జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

శుక్రవారం | 6 | మార్చి | 2026 • పేజీలు : 8




## ఆన్ లైన్ లోనే పౌర సేవల దరఖాస్తుల విచారణ

- ములుగు ఆర్డీఓ ఎన్ వెంకటేష్
- జిపిఓలకు మీసేవ మొబైల్ యాప్ పై శిక్షణ
- ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్
- ఇక పూర్తిగా కాగిత రహితం
- దశలవారీగా కులం, నివాసం వంటి ఇతర ధ్రువపత్రాలు సులువుగా జారీ చేసే విధానం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో పౌర సేవలను పారదర్శకంగా వేగవంతంగా అందించేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని

మిగతా 2 లో...

## న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**ధర్మసాగర్, మార్చి05 (ప్రజాజ్యోతి)** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ఆయా గ్రామాల్లోకి ప్రజల జీవన శైలి, పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా జరిగే నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పని తీరు, బీట్లు, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణ పై స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్ కు సంబంధించి రికార్డులను సీపీ పరిశీలించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ

మిగతా 2 లో...



## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి

- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద
- మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళాలో కలెక్టర్

**వరంగల్, మార్చి05(ప్రజాజ్యోతి):** మారుతున్న వాతావరణ పరిస్థితులు మరియు వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా రైతులు నూతన సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ ఆధునిక వ్యవసాయాన్ని చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అండ్ హెడ్ డాక్టర్ అరుణ జ్యోతి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగుపై కిసాన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కిసాన్ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ

మిగతా 2 లో...

## రామన్నగూడెం ముళ్లకట్ట పుష్కర ఘాట్ లను సందర్శించిన ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్



**ఏటూర్ నాగారం మార్చి 05 ప్రజాజ్యోతి :** స్నాన ఘట్టాల ఏర్పాటు, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్ స్థలాల ఏర్పాటు,స్నాన గట్టాల వద్ద భద్రతా ఏర్పాట్లపై పరిశీలన రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను సమీక్షించేందుకు ములుగు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కేకాన్ సుధీర్ రామనాథ్ శుక్రవారం వారం ములుగు జిల్లాలోని ప్రధాన స్నాన ఘాట్‌లను పరిశీలించారు. మంగపేట మండలంలోని చుంచుపల్లి, పొడుమూరు ఘాట్‌లతో పాటు ఏటూరు నాగారం మండలంలోని రామన్నగూడెం, ముల్లకట్ట స్నాన ఘాట్‌ల వద్దకు వెళ్లి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత పోలీసు అధికారులు మరియు ఇతర శాఖల అధికారులతో ఎస్పీ సమావేశమై గతంలో జరిగిన జాతరల సమయంలో అమలు చేసిన పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణ, భక్తుల భద్రత, నదీ తీరంలో భద్రతా ఏర్పాట్లు

మిగతా 2 లో...

## పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలి

- శాంతిభద్రత పరిరక్షణకు కృషి చేయాలి
- సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత
- మండిబజార్ లో పర్యటించిన డీసీపీ



**వరంగల్ సిటీ, మార్చి 05 (ప్రజాజ్యోతి):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత గురువారం సాయంత్రం నగరంలోని మండి బజార్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మట్టేవాడ ఇన్ స్పెక్టర్ ఎన్. కరుణాకర్ మరియు ఇంతె జార్ గంజ్,

మిగతా 2 లో...

# రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి

(మొదటి పేజీ తరువాయి...)

సాంకేతిక పద్ధతులు, పంటల నిర్వహణ విధానాలు, యంత్రాల వినియోగం, పంట రక్షణ చర్యలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా సందర్శించి రైతులతో ముచ్చటించారు. అనంతరం కృషివిజ్ఞానకేంద్రం ద్వారా 2023–25 మధ్య నిర్వహించిన అధిక సాంద్రత పత్తి సాగు కార్యక్రమాలు, ప్రదర్శనలు, రైతు శిక్షణలు మరియు ఫలితాలను ప్రతిబింబించే రెండు సంవత్సరాల కార్యకలాపాల సీడీని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు సూచించే ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా పంటల దిగుబడిని పెంచుకోవచ్చని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణలు, శాస్త్రీయ సూచనలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతు



లను అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్ మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి పద్ధతిని రైతులు అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ పద్ధతితో గులాబీ రంగు పురుగు ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని, కూలీల వ్యయం కూడా గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతిపై రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్, వరంగల్ జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ అనురాధ, జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్లు సారంగం, సారంగపాణి, హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాస రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ నిర్మలతో పాటు కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజు, డాక్టర్ సాయికిరణ్, యంగ్ ప్రొఫెషనల్స్ హర్ష, సాయి చంద్ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రైతులకు శాస్త్రీయ వ్యవసాయం పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు ఆధునిక పద్ధతులను ప్రోత్సహించే వేదికగా నిలిచింది.

## న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి



(మొదటి పేజీ తరువాయి...)

ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, విధి నిర్వహణలో అలసత్వంతో వ్యవహరించకుండా విధులు నిర్వహించాలని, ముఖ్యంగా పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలియజేసారు. పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తో పాటు, ఎస్. ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రామన్నగూడెం ముళ్లకట్ట పుష్కర ఘాట్ లను సందర్శించిన ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్



(మొదటి పేజీ తరువాయి...)

వంటి అంశాలపై చర్చించారు. గోదావరి పుష్కరాల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాలు, నది వద్ద భద్రతా చర్యలు, భక్తుల రద్దీ నియంత్రణ వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఎస్పీ . సూచించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా పుష్కర స్నానాలు చేయడానికి అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నారు.

## పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

మట్టేవాడ పోలీస్ స్టేషన్ లకు చెందిన ఎస్ ఐలతో ఆమె సమావేశమయ్యారు. రంజాన్ సందర్భంగా మండి బజార్ ప్రాంతంలో అమలు చేయాల్సిన ట్రాఫిక్ మళ్లింపుల గురించి అధికారులకు వివరించి, ట్రాఫిక్ ను సాఫీగా నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే ఆ ప్రాంతంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రజల భద్రతను కాపాడాలని మరియు చట్టం,శాంతి భద్రతలను పరిరక్షించాలని డీసీపీ కవిత పోలీసులకు సూచించారు.

## ఆన్ లైన్ లోనే పౌర సేవల దరఖాస్తుల విచారణ



(మొదటి పేజీ తరువాయి...)

అమల్లోకి తీసుకువచ్చింది.గ్రామ పరిపాలనాధికారులు వినియోగించుకునే విధంగా ప్రత్యేక మొబైల్ అనువర్తనాలను అందుబాటులోకి తీసుకువచ్చింది.ఇకపై పౌర సేవల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన,రెవెన్యూ సిబ్బంది నివేదికల సమర్పణ తదితర ప్రక్రియ మొత్తం ఆన్ లైన్ విధానంలోనే కొనసాగనుంది. కాగిత రహిత విధానం అమలులోకి రావడంతో సమయానికి సేవలు అందడం,పారదర్శకత పెరగడం జరుగుతుందని ఆర్డిఓ ఎన్ .వెంకటేష్ తెలిపారు.ప్రస్తుతం ఆదాయ ధ్రువీకరణ పత్రం సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చారు.దశలవారీగా కులం,నివాసం వంటి ఇతర ధృవపత్రాల సేవలను అందుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు. ములుగు జిల్లాలో ఈ మొబైల్ యాప్ వినియోగం పై కలెక్టరేట్ కార్యాలయంలో ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ గురువారం శిక్షణ ఇచ్చారు. మీసేవ ద్వారా అప్లై చేస్తే దరఖాస్తు తొలుత గ్రామ రెవెన్యూపాలనాధికారి(జిపిఓ)కి లాగిన్ లోకి వస్తుంది. ఆయన విచారణ తర్వాత మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్(ఎంఆర్ ఐ)కి,తదనంతరం ఆర్ ఐ నేరుగా డిప్యూటీ తహసీల్దార్ (డీటీ)లాగిన్ కి చేరవేరుస్తారు.ఆన్ లైన్‌లో ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తుంటారు. ఇప్పటికే చాలా చోట్ల ఆదాయ పత్రాన్ని ఆన్ లైన్ లో ధ్రువీకరించే ప్రక్రియ మొదలైందని ములుగు ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,అన్ని మండలాల జిపిఓలు &మీ సేవ జిల్లా మేనేజర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ పథకాలపై అవగాహన



**శాయంపేట మార్చి 5 ప్రజా జ్యోతి:** మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో పోస్ట్ బ్రాంచ్ ఆఫీసర్ కోడెల రమేష్ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ ఖాతాను తీసుకోవాలని అన్నారు. అమ్మాయిల సంరక్షణ చదువు నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 10 సంవత్సరాల లోపు అమ్మాయిల కోసం సుకన్య సమృద్ధి యోజన పేరుతో పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. అమ్మాయిల సంక్షేమం భవిష్యత్తు కోరుకునే తల్లిదండ్రులు పోస్ట్ ఆఫీస్ లో ఖాతా తెరుచుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల స్వరూప సుధాకర్ రావు, ఉప సర్పంచ్ లక్ష్మణ్ రావు, గుజ్జుల రవీందర్ జీ, కిషన్ రావు, మహేందర్ నాగేశ్వరరావు శ్రీనివాస్ రాజేందర్ నిరంజన్ రావు శంకర్రావు, విమల, నర్సమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీనియర్ మేటు తొలగింపు



**శాయంపేట మార్చి 5 ప్రజా జ్యోతి:** మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను పర్యవేక్షిస్తున్న సీనియర్ మేటు ముక్కెర రంజిత్ కుమార్ ను గ్రామపంచాయతీ తీర్మానం ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాంకుడోత్ సదర్ లాల్ మాట్లాడుతూ రంజిత్ కుమార్ ఉపాధి హామీ పథకం లో చేసిన పనులలో అనేక అవకతవకలకు పాల్పడినట్టు తెలిపారు. గురువారం గ్రామసభ నిర్వహించి వార్డు సభ్యుల సమక్షంలో తీర్మానం చేసి తొలగించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ సంఘాల బిక్షపతి,వార్డు సభ్యులు మిరియాల సమ్మక్క,అజ్మీర జోయ్, తరాల చంద్రమౌళి, గోపరాజు లక్ష్మి , ఒంటేరు వెంకట్రాజు, బొమ్మ కంటి శాంతి కుమార్,తరాల లక్ష్మి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దీక్షకుంట్ల కంటమహేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక పూజలు



**నెక్కొండ మార్చి 5 (ప్రజా జ్యోతి)** నెక్కొండ మండలంలోని దీక్షకుంట్ల గ్రామ గౌడ కులస్థుల ఆరాధ్య దైవం కంటమహేశ్వర స్వామి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. గౌడ కులస్థులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, పట్టణ అధ్యక్షుడు ఇదునూరి సాయికృష్ణ, ఓబీసీ విభాగం నుంచి రాచకొండ రఘు, లావుద్య తిరుమల్ పాల్గొన్నారు. సిద్దన రమేష్,బండి హరీష్,కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ బండి శివకుమార్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రావుల మహిపాల్ రెడ్డి, సింగం ప్రశాంత్, చల్లా పాపిరెడ్డి, చల్లా రగోత్తం రెడ్డి, లావుద్యా సామ్యా నాయక్, రావుల తిరుపతి రెడ్డి, మెరుగు కుమారస్వామి, పులి నవీన్, మెరుగు విజయ్ తదితర గ్రామస్థులు, గౌడ కులస్థులు ఈ పూజా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 05** గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ శ్రీ ప్రకాష్ రమణి గాయత్రి దంపతులు కెటిపిపి మహిళా ఉద్యోగులు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సృష్టికి ఆధారం ప్రతి సృష్టికి ప్రతి రూపం స్థితికి అపురూపం లయకు అనుసరణీయం స్త్రీ రూపం భగవంతుడే అవనిపై అవతారం ఎత్తాలన్నా మాతృమూర్తి గర్భాలయం రాముడైన కృష్ణుడైన ఏ అవతారమైన మానవ మనుగడకు మనిషిగా మారడానికి మానవుడే మాధవుడవడానికి అమ్మ నేర్పే బాట ఆ అమ్మే స్త్రీ మూర్తి అని కొనియాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉద్యోగులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు విధులలో ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రస్తుతం సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు వాటిని తిప్పి కొట్టాల్సిన సూచనలు సలహాలు నెమరువేసుకుంటూ కేక్ కట్ చేసి శాలువా బొకే లతో సత్కరించు కోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కెటిపిపి మహిళా ఉద్యోగులు ఇంజనీర్లు ఓ & యం అర్టీజన్ కార్మికులు తదితరులు దాదాపు 200 మందికి పైగా పాల్గొన్నారు.

## జి.కె.ఎఫ్ ఆధ్వర్యంలో తడి, పొడి విధానంపై అవగాహన కార్యక్రమం

**పర్వతగిరి, మార్చి 05 (ప్రజాజ్యోతి)** జి.కె.ఎఫ్ కోఆర్డినేటర్ గటిక మృదుల ఆధ్వర్యంలో పర్వతగిరి మండలంలోని ఏనుగల్ రైతు వేదికలో ఏ డబ్ల్యు డి (ఆల్టర్నేట్ విట్టింగ్ అండ్ డ్రయింగ్) తడి,పొడి విధానం ద్వారా వరి సాగు చేసే విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగెం—పర్వతగిరి ప్రాంతాలకు చెందిన ఫీల్డ్ కోఆర్డినేటర్లు మరియు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వరి పంటలో తడి—పొడి పద్ధతిని పాటిస్తే తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని తెలిపారు. నీటిని నిరంతరం నిల్వ ఉంచకుండా అవసరమైనప్పుడు మాత్రమే పెట్టడం ద్వారా నీటి పొదుపు సాధ్యమవుతుందని వివరించారు. అదేవిధంగా పంట సంరక్షణ, నీటి నిర్వహణ, దిగుబడిని పెంచే ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు వివరించారు. రైతులు ఈ విధానాన్ని పాటించి మంచి దిగుబడులు సాధించాలని సూచించారు.



## జిల్లాలో సమృద్ధిగా యూరియా

- రైతులు అవసరాన్ని మించి యూరియా కొనుగోలు చేయవద్దు
- జిల్లా వ్యవసాయ అధికారి బాపూరావు



**మల్హర్ రావు, మార్చి 5, ప్రజాజ్యోతి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో రైతులకు అవసరమైన యూరియా అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ప్రభుత్వ గుర్తింపు పొందిన విక్రయ కేంద్రాలలో సమృద్ధిగా ఉందని జిల్లా వ్యవసాయ అధికారి బాపూరావు తెలిపారు.

మండల కేంద్రమైన తాడిచర్ల లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు ప్రస్తుత అవసరాలకు తగు విధముగా యూరియా సరఫరా జరుగుతుందని, యూరియా సరఫరా లో ఎలాంటి అంతరాయం లేదని రైతులు తమ అవసర నిమిత్తం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. యూరియా దొరకదు అనే అపోహలో ముందస్తు పంటల కోసం యూరియాను కొనుగోలు చేయవద్దని తద్వారా ప్రస్తుత అవసరాలకు కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. జిల్లాలో యూరియా పూర్తిగా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరుగుతున్నాయని భవిష్యత్తులో రైతులకు అవసరమైన యూరియా యాప్ ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని కావున రైతులు ఇట్టి విషయాన్ని గమనించి ముందస్తు అవసరాల కోసం యూరియా కొనుగోలు చేయవద్దు అని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో యాసంగి వరి పంట దాదాపు చివరి దశకు వచ్చిందని కావున యూరియా కొరత ఏర్పడే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో లేదని ఆయన వివరించారు. గత సంవత్సర యూరియా అమ్మకాలతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరం యూరియా అమ్మకాలు గణనీయంగా పెరిగాయని అయినాప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయడం జరుగుతుందని డీఏవో తెలిపారు.

## లక్ష్మీదేవిపేట గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు

- - సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్





**వెంకటాపూర్ /ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి ):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మండలం లక్ష్మీ దేవిపేట గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేసినట్లు గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ తెలిపారు. అన్నారు.గురువారం గ్రామ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పలు తీర్మానాలను చేశారు.వేసవి సమీపించడం వల్ల మంచినీటి ఎద్దడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ లైట్లు,గ్రామంలో పరిసరాల పరిశుభ్రత,చెత్త, చెదారాన్ని నిరంతరం డంపింగ్ యార్డుకు తరలించడం,సైడ్ డ్రైనేజీ లలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడడం, గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీల నిర్మాణంతో పాటు,ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేద ప్రజలకు జీవనోపాధి కల్పించడం లాంటి పనులను చేపట్టడం, గ్రామాన్ని సుందరీకరణ చేసి మరో గంగదేవిపల్లి గ్రామంగా గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామసభ దృష్టి సాధించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండ తిరుపతి, వార్డు సభ్యుడు కడివెండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత బక్కి అశోక్ ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నెక్కొండ మార్చి 5 (ప్రజా జ్యోతి )** ఇటీవల ప్రమాదవశాత్తు కాలికి గాయమైన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. గురువారం మండలంలోని చంద్రుగొండ గ్రామంలో ఉన్న అశోక్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇదునూరి సాయికృష్ణ, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్, చెన్నరావుపేట మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, ఆమినాబాద్ ఉపసర్పంచ్ బండి హరీష్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివ కుమార్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కొనిజెటి బిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు బక్కి నరేష్, మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, సీనియర్ నాయకులు చల్లా పాపిరెడ్డి, చల్లా రగోత్తం రెడ్డి, పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్యా నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, చంద్రుగొండ గ్రామ ఉపసర్పంచ్ బుద్దె సంపత్, వార్డు సభ్యులు కొమ్ముల చిన్నారి, అనూష రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వాదించిన నాయకులు



**మల్హర్, మార్చి 05 ప్రజాజ్యోతి** మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ మహాసభ జిల్లా యువత ఉపాధ్యక్షుడు ముద్రవేని సురేష్ –మౌనిక దంపతుల కూతురు ఆద్యశ్రీ కర్ణవేధన మహోత్సవం గురువారం తాడిచెర్ల లో జరుగగా ఈ మహోత్సవ కార్యక్రమానికి మండల మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, తాడిచెర్ల వార్డు సభ్యులు తిర్రి అశోక్ గౌడ్, హజరై చిన్నారి ఆధ్యశ్రీ ని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ



**మల్హర్, మార్చి 05 ప్రజాజ్యోతి** మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో మరియు పెద్దతుండ్ల లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు చత్రపతి శివాజీ సేన ఆధ్వర్యంలో గురువారం పరీక్ష ప్యాడ్లు పెన్నులను పంపిణీ చేశారు. అదేవిధంగా కస్తూర్బా బాలికల పాఠశాలలో మరియు పెద్దతుండ్లలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాల గురించి వారి యొక్క విద్యా విధానం గురించి విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. రాయబోతున్నటువంటి పదవ తరగతి పరీక్షల్లో ఈ మండలంలోని అత్యధిక మార్కులు సాదిస్తారో వారికి ప్రత్యేకమైన బహుమతిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించినటువంటి కస్తూర్బా బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి మరియు ఉపాధ్యాయురాలకు చత్రపతి శివాజీ సేన తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ సేన మండల కన్వీనర్ అజ్మీర నరేష్, చత్రపతి శివాజీ అభిమాని బండ శ్రీకాంత్ పటేల్, బండారీ శ్యామ్, ఊరుగొండ సాగర్, బండ సాయి కుమార్. పాల్గొనడం జరిగింది.

## మామునూరు విమానాశ్రయ ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్



**వరంగల్ సిటీ, మార్చి05(ప్రజాజ్యోతి):** మామునూరు విమానాశ్రయం అభివృద్ధి పనుల నేపథ్యంలో కొత్తగా భూసేకరణ చేసి హద్దులు నిర్ణయించిన ప్రాంతాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి మామునూరు విమానాశ్రయానికి సంబంధించిన భూసేకరణ ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్, కొత్తగా సేకరించిన భూముల సర్వే నంబర్లు మరియు నిర్ణయించిన హద్దులను పరిశీలించారు. భూహద్దుల నిర్ధారణ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డీఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవో సుమ, ల్యాండ్ సర్వే ఏడీ శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ ఈ రాం ప్రసాద్, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రాజేందర్, తహసీల్దార్ ఇక్బాల్ పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు ఎమ్మెల్యే గండ్ర



**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 05** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరాస్యానికి ప్రతీకా అని ఎమ్మెల్యే అన్నారు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీకను సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు అన్ని మతాలు చెప్పేవి ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో ఉండాలన్నారు. అనంతరం ఈ మసీదుకు కావాల్సిన మౌలిక సదుపాయాల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ జాతీయ అవార్డుకు ఎంపికైన దుంప నర్సయ్య



**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 05** కొండ లక్ష్మణ్ బాపూజీ 2026 జాతీయ అవార్డుకు గణపురం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దుంప నర్సయ్య ఎంపికయ్యారు. మార్చి 15 న ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే 18వ నేషనల్ కాన్ఫరెన్స్ బహుజన సాహిత్య అకాడమీ సందర్భంగా అందజేయనున్నారు. సేవా భావం కలిగిన నర్సయ్య సంఘం అభివృద్ధికి, పేదల కోసం వివిధ కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తుంటారు. ఈ సందర్భంగా అవార్డు సెలెక్షన్ కమిటి నేషనల్ చైర్మన్ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ గురువారం అవార్డు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు జాతీయ అవార్డుకు ఎంపికైన దుంప నర్సయ్య కు శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం సభ్యులు, మోరంచపల్లి సర్పంచ్ నరేడ్ల తిరుపతి రెడ్డి,నాయకులు కొత్త వెంకన్న,లక్కం రాములు,సూర బాబురావు,సూరినేని సంపత్ రావు,బొడిగె చంద్రమౌళి,బిక్షపతి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించిన సీఐ సుజాత



**వరంగల్ సిటీ, మార్చి 05(ప్రజాజ్యోతి):** నగరంలోని దేశాయిపేట లో గల సి కే ఎం కళాశాలలో విద్యార్థులకు గురువారం ట్రాఫిక్ నియమాలు మరియు వాటి ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ సిఐ కే సుజాత హాజరై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, అధిక వేగంతో వాహనం నడపడం, మరియు రాంగ్ రూట్ లో వాహనం నడపడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనల గురించి విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా ఈవ్ టీజింగ్ మరియు ర్యాగింగ్ వంటి సమస్యల నివారణ గురించి కూడా అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది విద్యార్థులు హాజరై, బాధ్యతాయుత ప్రవర్తన, రోడ్డు భద్రత మరియు కళాశాల ప్రాంగణంలో క్రమశిక్షణ మరియు పరస్పర గౌరవం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్



**నర్సంపేట మార్చి 5 (ప్రజా జ్యోతి)** నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి పూజలు నిర్వహించి,నర్సంపేట పట్టణ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతుణ్ని ప్రార్థించారు.ఈ పుణ్యక్షేత్ర దర్శనం అనంతరం దేవాలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.నర్సంపేట నియోజకవర్గ,పట్టణ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా నర్సంపేట మున్సిపాలిటీ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ తెలిపారు.

## అర్హులైన వారందరికీ పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

- ఎంసిపిఐ(యు)డిమాండ్.



**చెన్నారావుపేట మార్చి 05 (ప్రజా జ్యోతి)** మండలంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ తక్షణమే పింఛన్లు విడుదల చేయాలని, ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఎంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో గురువారం చెన్నారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్ ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌కు వినతి పత్రం అందజేశారు.అనంతరం జన్ను రమేష్ మాట్లాడుతూ.. ఈ క్రింది ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.గత ఐదేళ్లుగా దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని, ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉపాధి పనులు జరిగే చోట కూలీలకు టెంట్లు, తాగునీరు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, కూలీల వేతనాలను వారం వారం నేరుగా వారి ఖాతాల్లో జమ చేయాలి మరియు కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలనీ ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాటును వేగవంతం చేయాలనీ స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిధులు విడుదల చేయాలని, దోమల నివారణకు మందు పిచికారీ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## చెల్పూర్ రామాలయంలో ఘనంగా సుదర్శన చక్రచర ప్రతిష్ట మహోత్సవం



**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 05** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని సీతా రామాంజనేయ రాధా వేణుగోపాలస్వామి దేవాలయంలో సుదర్శన చక్ర చర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గురువారం నేత్రపర్వంగా నిర్వహించారు.స్థానిక సర్పంచ్ కావటి రజిత రవీందర్, ఉప సర్పంచ్ పోనగంటి మలహాల్ రావు,పిన్నింటి సుజాత శ్రీనివాసరావు దంపతులు పిన్నింటి మాధవరావు తిరుపతిరావు,బాబురావు అర్చకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## శ్రీ సోమేశ్వర తొర్రూర్ రోడ్ ఆటో యూనియన్ అధ్యక్షులుగా పసలాది అశోక్



**పాలకుర్తి మార్చి 05 / ప్రజా జ్యోతి:** మండలంలోన తొర్రూర్ గ్రామం లో శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ సమావేశం గురువారం దుర్గమ్మ గుడి ఆవరణలో సమావేశం నిర్వహించడం జరిగినది. శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ నూతన అధ్యక్షులుగా పసులాది అశోక్, (తొర్రూర్ ) ఉపాధ్యక్షులు.( శాతపురం) అంగడి.నరసయ్య .కోశాధికా రి దర్గాని. సురేష్,కార్యదర్శి మరోజు. సోమేశ్వరచారి. యూనియన్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్ గంటా రవిందర్




**పాలకుర్తి మార్చి 05 / ప్రజా జ్యోతి /** విద్యార్థిని విద్యార్థు లు కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాదించాలని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంటా రవిందర్ అన్నారు. ఈనెల 14వ నుండి పదవ తరగతి పరీక్షలు ఉన్న నేపథ్యంలో మండల కేంద్రం లోని కస్తూర్బా, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో పురుషులకు ధీటుగా మహిళలు రాణిస్తు న్నారని, జీవితంలో ఏదైనా సాధించాలన్న పట్టుదల తోచదివి పరీక్షలకు ప్రిపేర్ కావాలని తెలిపారు.ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో మరుగుజ్జు తో పుట్టిన మహిళ తన జీవన ప్రయాణంలో అనేక అవమా నాలు ఎదురైనా భరించి పట్టుదలతో ఐఏఎస్ సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల్లోకి వైద్యారోగ్య కార్యక్రమాలు

- - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు



**వరంగల్ సిటీ, మార్చి 05(ప్రజా జ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు గురువారం ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వ నిర్దేశించిన 99 రోజుల కార్యక్రమం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" గురించి వరంగల్ జిల్లాలోని వైద్యాధికారులకు జూమ్ మీటింగ్ ద్వారా వివరిస్తూ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం జూన్ 22వరకు దశలవారీగా వైద్య ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల దగ్గరికి తీసుకెళ్లి వారి అవసరాల అనుగుణంగా పరీక్షలు, చికిత్సలు చేసి ఆరోగ్యవంతమైన తెలంగాణ పౌరులుగా తయారు చేయాలని నిర్దేశించడం జరిగినది. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్లో ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ మహాత్మ జ్యోతిరావు పూలే ట్రైబల్ బీసీ వెల్ఫేర్ హాస్టల్ బుధరావుపేటలో పర్యటించి ప్రత్యేకమైన వైద్యాధికారుల ద్వారా విద్యార్థుల యొక్క ఆరోగ్య పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం కిశోర రక్ష కార్యక్రమం ద్వారా విద్యార్థిని విద్యార్థులను నిర్దేశించిన సమయానుకూలంగా స్క్రీనింగ్ పరీక్షలు చికిత్సలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ అరుణ్ జోషి, సి హెచ్ ఓ రాజయ్య, సీసీ నాగరాజు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి అందజేసిన మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం



**నర్సంపేట మార్చి 5 (ప్రజా జ్యోతి)** నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని దొంతి మాధవరెడ్డి కి రాబోయే రోజుల్లో మంత్రి పదవి లభించాలని..ప్రజలకు మరింత సేవ చేసే గొప్ప అవకాశం దక్కాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ శ్రీవారి ప్రసిద్ధ లడ్డు ప్రసాదాన్ని, అందించిన నర్సంపేట మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం.అదేవిధంగా నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ను వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో , హేమంత్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి





**చెన్నారావుపేట మార్చి 05 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని ఎల్లయ్యగూడెం – మాధవనగర్ గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గూడూరుకు చెందిన పిట్టల అరవింద్ (22) తన బంధువుల ఇంటికి ఓ కార్యక్రమం నిమిత్తం జల్లి గ్రామానికి వెళ్ళాడు. గురువారం రాత్రి 8 గంటల సమయంలో తిరిగి గూడూరుకు తన మోటార్ సైకిల్పై బయలుదేరాడు. రాత్రి 9 గంటల ప్రాంతంలో ఎల్లయ్యగూడెం – మాధవనగర్ మధ్య గల మూలమలుపు వద్దకు చేరుకోగానే వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి బైక్ పక్కనే ఉన్న మొక్కజొన్న చేనులోకి దూసుకెళ్లింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో అరవింద్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.మృతుడి తండ్రి పిట్టల సారంగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తన కుమారుడి మరణంపై ఎటువంటి అనుమానాలు లేవని, శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని అప్పగించాలని తండ్రి కోరినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

## పర్వతగిరి మండలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియామకాలు



**పర్వతగిరి, మార్చి 05 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీని బలోపేతం చేసే దిశగా కీలక నియామకాలు చేపట్టారు. మండల అధ్యక్షుడిగా గరుగు రాజుని, అలాగే మండల సోషల్ మీడియా ఇంచార్జ్‌గా కత్తుల శ్రీనివాస్ ని నియమించినట్లు ఫోరం నాయకులు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం మరియు తెలంగాణ పునర్నిర్మాణం లక్ష్యాల సాధన కోసం పనిచేయడంతో పాటు, తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని వారికి సూచించారు. ఈ నియామకాలను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజనీకాంత్ (అడ్వకేట్ ) మరియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు చల్ల వెంకటేశ్వర్లు ప్రకటించారు.

## మాజీ సొసైటీ చైర్మన్ తల్లి అంతిమయాత్రలో పాల్గొన్న బొంపల్లి దేవేందర్ రావు



**పర్వతగిరి, మార్చి 05 (ప్రజా జ్యోతి )** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన మాజీ సొసైటీ చైర్మన్ మట్టపల్లి దేవేందర్ రావు తల్లి మట్టపల్లి ఉపేంద్రమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అంతిమయాత్రలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు పాల్గొన్నారు. మృతురాలి కుమారులు మట్టపల్లి దేవేందర్ రావు, అశోక్ రావు, వాసుదేవరావును పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి సర్పంచ్ దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం



**వరంగల్ కలెక్టరేట్ మార్చి 05 (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం వరంగల్ కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబాబాద్ కలెక్టరేట్ లో ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో నిర్వహించనున్న సమావేశానికి అధికారులు సమగ్రంగా సిద్ధం కావాలని ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న ప్రజా పాలన కార్యక్రమాలు, ప్రగతి ప్రణాళికలపై స్పష్టమైన సమాచారం సేకరించి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాల అమలు, అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలపై 99 రోజుల ప్రగతిని సమగ్రంగా నివేదిక రూపంలో సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా సేకరించి సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, జెడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, అలాగే సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాత ముగ్ధంపురం గ్రామాన్ని చెన్నారావుపేట మండలంలోనే కొనసాగించాలి

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతి.




**చెన్నారావుపేట మార్చి5 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట పాత ముగ్ధంపురం గ్రామాన్ని ప్రస్తుతం ఉన్న నర్సంపేట మండలములో కాకుండా ఇంతకుముందున్న చెన్నారావుపేట మండలంలోనే కొనసాగించాలని కోరుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి గ్రామ ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు.గురువారం నాడు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు తమ విన్నపాన్ని తెలియజేశారు. భౌగోళికంగా, పరిపాలనా పరంగా గ్రామానికి చెన్నారావుపేట మండలమే సౌకర్యవంతంగా ఉంటుందని ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ విన్నపంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ననుమాస కరుణాకర్, ఉప సర్పంచ్ అల్వాల శ్రీనివాస్, వార్డు సభ్యులు కట్టురి లక్ష్మణ చారి, జన్ను రమేష్, మాదాసి అనిత రమేష్, పటాన్ హసీనా బొత్త, అలాగే నాయకులు ననుమాస రాములు, నాగాపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ఢీకొని ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు నిందితుడిపై కేసు నమోదు

**చెన్నారావుపేట మార్చి 5 (ప్రజా జ్యోతి )** అతివేగంగా వచ్చిన బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన చెన్నారావుపేట మండల పరిధిలో చోటుచేసుకుంది.మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నామిండ్ల పూల (55), రాశాల రేణుక (30) అనే ఇద్దరు మహిళలు తమ మేకలను వ్యవసాయ బావి వద్ద మేపుకొని తిరిగి ఇంటికి వస్తున్నారు. అదే సమయంలో కోనాపురం గ్రామానికి చెందిన మరిపాల మహేందర్ తన టూ వీలర్‌పై కోనాపురం నుండి ఉప్పరపల్లికి అతివేగంగా వెళ్తూ వీరిని బలంగా ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో మహిళలిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. బాధితురాలు పూల తరపున నామిండ్ల మల్లయ్య ఫిర్యాదు మేరకు నిందితుడు మహేందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

## ఉపాధి హామీ పథకంలోలోటు పాట్లు గుర్తించేందుకే సామాజిక తనిఖీ

- పిడి రామ్ రెడ్డి.



**రాయపర్తి, మార్చి 5,ప్రజా జ్యోతి.** ఉపాధి హామీ పనుల్లో లోటుపాట్లు అవకతవకలు గుర్తించేందుకు ప్రతి ఏడాది సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించడం జరుగుతుందని డి ఆర్ డి ఓ పిడి రామ్ రెడ్డి అన్నారు. గురువారం గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 16 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత ఏడాది ఏప్రిల్ 2024 నుంచి 31మార్చి 2025 వరకు నిర్వహించిన మండలంలోని 40 గ్రామాలలో చేపట్టిన పనులపై డి ఆర్ పిల నివేదికను చదివి విని పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషన్, ఏపీఓ కుమార్,పి ఆర్ ఏఈ శ్రీప్రియ,వివిధ గ్రామాల సర్పంచులు, ఉపాధి హామీ పథకం లో పాల్గొన్న కూలీలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యువతులు రోగనిరోధక టీకా వేయించుకోవాలి



**వెంకటాపురం,మార్చ్ 5 (ప్రజాజ్యోతి ):** యువతులకు రోగనిరోధక శక్తి పెరగడానికి క్యాన్సర్,ఇతర రోగాల బారిని పడకుండా ముందస్తుగా రక్షణ టీకా చేయించుకోవాలని ఏటూరు నాగారం ఐటిడిఏ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ క్రాంతి కుమార్ అన్నారు.గురువారం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి,ఆశా కార్యకర్తలకు హెచ్ఐవి వ్యాక్సిన్ టీకాలు వేశారు. ఆయన మాట్లాడుతూ..14,15 సంవత్సరాల వయసు గల ఆడపిల్లలకు సర్వేకల్ క్యాన్సర్ లాంటివి సోకకుండా ముందస్తు రక్షణ చర్యగా పిల్లల తల్లిదండ్రులు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని సూచించారు.వైద్య సిబ్బంది విధులకు సమయపాలన పాటించాలని,వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు.ఉపాధి హామీ,వలస కూలీల వద్దకు వెళ్లి సలహాలు సూచనలు అందించాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ భవ్య శ్రీ ఉన్నత విద్యను అభ్యసించడానికి గైనకాలజిస్ట్ గా(పీజి)సీటు రావడంతో వైద్యాధికారులు,సిబ్బంది, ఆశా కార్యకర్తలు భవ్యశ్రీని శాలువాతో సత్కరించారు.డాక్టర్ భాస్కర్,ఆశిక్,పీహెచ్ఎన్ ఏకమ్మ,సూపర్వైజర్ రామలక్ష్మి ,హెచ్ ఈ ఓ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ లు,ఏఎన్ఎంలు,ఆరోగ్య కేంద్రం స్టాప్,ఆశా కార్యకర్తలు పాల్గొనడం పాల్గొన్నారు.

## నాగేల్లి సురేష్ చిత్రపటానికి నివాళులర్పించిన ఈగ మల్లేశం



**వర్ధన్నపేట మార్చి 5, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా,వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన నాగెల్లి సురేష్ దశదిన కార్యక్రమం సందర్భంగా కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సురేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ, నాగెల్లి సురేష్మరణం బాధాకరమని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ మేయర్ కక్కే సారయ్య, గాడిపల్లి హరిబాబు, రాజు, భాను, రమేష్, శ్రీను, రంజిత్, శ్రీరామ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపాలి

- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి
- ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి
- ఏటూర్ నాగారం ఏఎస్పి మనన్ భట్





**వెంకటాపురం మార్చి 5 (ప్రజాజ్యోతి ) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆటో,కార్ డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎటూర్ నాగారం ఏఎస్పీ మనన్ భట్ ఐపీఎస్ అన్నారు.తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అరైవ్.. అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం వెంకటాపురం మండల కేంద్రంలోని కాఫెడ్ స్కూల్ ఆవరణలో స్థానిక సర్కిల్ పోలీసులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఎస్పి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆటో డ్రైవర్లు, కారు డ్రైవర్లు తాము నడిపే వాహనాలను అత్యంత జాగ్రత్తగా నడపాలని సూచించారు.మీపై నమ్మకం పెట్టుకుని ప్రయాణించే ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల బాధ్యత అని తెలిపారు.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ప్రత్యేకంగా హెచ్చరించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి బాధిత కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని పేర్కొన్నారు.ప్రతి వాహనదారుడు బాధ్యతతో వ్యవహరించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు.ఇంతకుముందు రోడ్డు ప్రమాదాలకు గురైన బాధితుల సందేశాలను కూడా వినిపించారు.వారి అనుభవాలను విన్న తర్వాత రోడ్డు భద్రత ఎంత ముఖ్యమో అందరికీ మరింత స్పష్టంగా తెలియజేశారు.అదేవిధంగా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు మొదటి గంటను గోల్డెన్ అవర్ గా పరిగణిస్తారని ఏఎస్పీ వివరించారు.ఆ సమయంలో క్షతగాత్రులను తక్షణమే ఆసుపత్రికి తరలిస్తే వారి ప్రాణాలను రక్షించే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గుడ్ సమారిటన్ పథకం ద్వారా ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించిన వ్యక్తికి రూ.25 వేలు నగదు ప్రోత్సాహకం అందజేయబడుతుందని తెలిపారు.అనంతరం ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు హెల్మెట్లు పంపిణీ చేశారు.యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు కార్యక్రమానికి హాజరైన వాలీబాల్ జట్లకు క్రీడా కిట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం సి.ఐ ముత్యం రమేశ్,వెంకటాపురం ఎస్.ఐ కె.తిరుపతిరావు,వాజేడు ఎస్.ఐ జె.సతీష్,పేరూరు ఎస్.ఐ జి.కృష్ణ ప్రసాద్,పి.ఎస్.ఐలు జి.తిరుపతి రెడ్డి,ఎమ్.సాయికృష్ణ,పోలీస్ సిబ్బందితో పాటు రాజకీయ నాయకులు వాజేడు,వెంకటాపురం ఆటో యూనియన్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## జడ సతీష్ కుటుంబానికి పరామర్శ



**వర్ధన్నపేట మార్చి 5, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, బీజేపీ జిల్లా మాజీ కార్యదర్శి, కట్రియాల గ్రామానికి చెందిన నాయకుడు జడ సతీష్ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఈరోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సతీష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన, సతీష్ లేని లోటు తీరనిదని పేర్కొన్నారు. బీజేపీ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన సతీష్ సేవలు మరువలేనివని అన్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ బీజేపీ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే సతీష్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని దేవుడిని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయబారపు కుమారస్వామి, జిల్లా మీడియా కన్వీనర్ అంకాల జనార్ధన్, జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి, కట్రియాల గ్రామ సర్పంచ్ సుల్తాన్ రాజు, శివనగర్ మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, బీజేపీ నాయకులు అడప రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**వెంకటాపురం,మార్చి 5 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధి లోని ఆర్ అండ్ బి రోడ్డు తోట మల్లికార్జున్ రావు ఇంటి వద్ద నుండి బొజ్జ లక్ష్మి ఇంటి వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి ఐదు లక్షల రూపాయల వ్యాయంతో మంజూరైన సిసి రోడ్డు పనులను గ్రామపంచాయతీ సర్పంచ్ బి రమ్య చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూనెం రాజేశ్వరి,వార్డు సభ్యులు దర్ర రవి,బద్ది ప్రశాంత్,చెరుకూరి అజయ్,బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్,రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయుడు,గారపు వెంకటేశ్వర్లు,భార్గవ్,ఆంజనేయులు,భరత్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నాగులమ్మ మహా జాతర

- భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తజనం
- రాజుపేట సెంటర్ లో వనదేవత కు నాగులమ్మ ఎదురుకోలు





**మంగపేట మార్చి 5(ప్రజా జ్యోతి):** మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధి లోగల లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో నాగులమ్మ జాతర మూడవ రోజు గురువారం రోజున పూజారులు, వడ్డెలు పాలమాకు వొర్రె వద్ద కంకవనానికి పూజలు చేసి సాయంత్రం రాజుపేట సెంటర్ నందు నాగులమ్మ అమ్మవారితో ఎదురుకోలు జరిపారు.ఎదురుకొలు చూడటానికి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదిలాబాద్ కు చెందిన ఆదివాసీ గుస్సాడి నృత్యం, తూర్పు గోదావరి జిల్లా చింతూరు గ్రామానికి చెందిన ఆదివాసీ ధింసా నృత్యం జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.రాత్రి 12:05 నిమిషాలకు నాగులమ్మ పగిడిద్ద రాజుల కళ్యాణ మహోత్సవం ఆదివాసీ సాంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నారు.అనంతరం 3 గంటలకు లోక కళ్యాణార్థం బాడిశ రామకృష్ణ స్వామిజీ అగ్నిగుండంలో నడవడం జరిగింది.ఆలయ ధర్మకర్త, మెనిజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి, పూజ కార్యక్రమాలను పర్యవేక్షించగా నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా పూజారులు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క, చౌళం భవాని, మడకం సుప్రజ, పోలిశెట్టి స్వరూప, వడ్డెలు కోర్స శ్రీకాంత్, మూయబోయిన శివ, తుర్స చిన్నబ్బాయి, కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి, మడకం రాజేశ్వర్ రావు, చౌళం వెంకటేశ్వర్లు, కొమరం మాధవ రావు, కొమరం పాపారావు, ఇరప రామకృష్ణ, ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై గ్రామపంచాయతీ గర్జన..!

- మద్యం అమ్మితే లక్ష జరిమానా.. గోరుగుట్టలో కఠిన హెచ్చరిక..!
- అక్రమ మద్యం విక్రయాలకు చెక్... బెల్ట్ షాపులపై ఉక్కు పాదం..!
- బెల్ట్ షాపులు నడిపితే భారీ జరిమానా.. గ్రామంలో కఠిన నిర్ణయం..!
- మద్యం విక్రయాలపై గ్రామపంచాయతీ వార్.. రూ.1 లక్ష ఫైన్ హెచ్చరిక..!



**పర్వతగిరి, మార్చి 05 (ప్రజాజ్యోతి)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని గోరుగుట్ట,జగ్గత్యండా గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై గ్రామపంచాయతీ ఉక్కుపాదం మోపింది. గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి భాస్కర్ నాయక్ నేతృత్వంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకుంది. గ్రామంలో ఎవరైనా ఇళ్లలో మద్యం విక్రయాలు నిర్వహిస్తే రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు. అయినప్పటికీ మద్యం విక్రయాలు కొనసాగితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో మద్యం విక్రయాల వల్ల రోడ్డు ప్రమాదాలు, కుటుంబ కలహాలు, ఖాళీ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయించే వారిపై సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయించే వారిపై గ్రామస్థులు సహకరించి సమాచారం ఇవ్వాలని గ్రామపంచాయతీ పాలక వర్గం కోరింది.

# కౌన్సిలర్ల అనుమతి లేని టెండర్లను రద్దు చేయాలి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** తోటి కౌన్సిలర్ల అనుమతి లేని టెండర్లను రద్దు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ దివాకరకు కొంత మంది కౌన్సిలర్లు వినతి పత్రాన్ని అందించారు. ములుగు మున్సిపాలిటీ కార్యాలయంలో గత నెల ఫిబ్రవరి 26న రూ.15 కోట్లకు కౌన్సిల్ అనుమతి లేకుండా టెండర్ కు పిలవడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వెంటనే టెండర్ ను రద్దు చేయాలని ములుగు జిల్లా కలెక్టరేట్లోని ఛాంబర్ లో గురువారం జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు.దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.ములుగు మునిసిపాలిటీలోఅభివృద్ధికి వేసే టెండర్లకు కౌన్సిలర్ల నిర్ణయాలను పరిగణలోకి తీసుకోని టెండర్ పిలుస్తూ, పాత టెండర్ ను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచిన చేశారని అన్నారు. మున్సిపాలిటీలో రూ.60 కోట్ల నిధులు నిల్వ ఉన్నాయని,వాటికి టెండర్లు ఎవరు పిలుస్తున్నారో ఎవరు పాడుతున్నారో తెలియని అయోమయ పరిస్థితిలో ఉందన్నారు.ములుగు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులు చేయాల్సింది ఉన్నప్పటికీ పూర్తిస్థాయి పాలకవర్గం అనుమతులు తీసుకోలేక పోవడంతో అభివృద్ధికి ఆటంకంవాటిల్లేల మున్సిపాలిటీ పాలకవర్గం వ్యవహరిస్తుందని ఆరోపించారు.వివిధ వార్డుల ప్రజలు మున్సిపాలిటీ అయిందని మురిసిపోయారు.తీర పాలకవర్గం పరిస్థితి చూస్తే ప్రజల ఆశలు నిరాశలే ఎదురయ్యేలా ఉన్నాయని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్వతంత్ర కౌన్సిలర్లు గంద్రకోట వాణి కుమార్, పోరిక రాజు,బిజెపి కౌన్సిలర్ కొత్త సురేందర్,బిఆర్ఎస్ కౌన్సిలర్లు కోయిల లక్ష్మి, బైకని సునీత ఓదెలు,రేసోజు పద్మ వేణుగోపాలచారి,బైకని అనూష సాగర్,గోనెల భరత్ కుమార్ తదితరులున్నారు.



# ఘనంగా లయోలా హైస్కూల్‌లో సైన్స్ అండ్ కల్చర్ ఎగ్జిబిషన్



**పర్వతగిరి, మార్చి 05 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల కేంద్రంలోని లయోలా హై స్కూల్ ఆవరణలో కళ, సైన్స్ మరియు సంస్కృతి ప్రదర్శన (ఆర్ట్, సైన్స్ అండ్ కల్చర్ ఎగ్జిబిషన్) ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల ప్రతిభను వెలికితీసేలా నిర్వహించిన ఈ కార్యక్రమం సందర్శకులు, అధికారులు మరియు తల్లిదండ్రుల ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు చెంపక వల్లి ఆధ్వర్యంలో, డైరెక్టర్ ధనరాజన్ మరియు ప్రధానోపాధ్యాయుడు సోమయ్య సమన్వయంతో నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను సందర్శించిన మండల విద్యాధికారులు బిక్షపతి సర్ మరియు జయరాజ్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించి వారి ప్రతిభ, సృజనాత్మకతను ప్రశంసించారు. విద్యార్థులు ఎంతో కృషితో రూపొందించిన ప్రయోగాలు, మోడల్స్ మరియు కళా ప్రదర్శనలు చూసి వారు సంతోషం వ్యక్తం చేశారు. ఎగ్జిబిషన్‌లో వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు శాస్త్రీయ ప్రయోగాలు, వినూత్న మోడల్స్, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి, వ్యవసాయం వంటి అంశాలపై ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా తెలంగాణ సంప్రదాయ కళలు, సంస్కృతి, పండుగలు, జానపద సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయడం సందర్శకులను ఆకట్టుకుంది. ప్రదర్శనలో హారర్ రూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు సృజనాత్మకంగా రూపొందించిన ఈ విభాగం సందర్శకుల్లో ఉత్కంఠ రేపుతూ పెద్ద సంఖ్యలో ప్రజలను ఆకర్షించింది. అలాగే కళా ప్రదర్శనల్లో చిత్రలేఖనం, హస్తకళలు, పర్యావరణ సందేశాలు కలిగిన మోడల్స్ ప్రత్యేకంగా నిలిచాయి. ఈ ఎగ్జిబిషన్ విద్యార్థులలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకతను పెంపొందించే మంచి వేదికగా నిలిచిందని అధికారులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు చూపించిన ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేయగా, పాఠశాల నిర్వహణ కూడా ఇలాంటి విద్యా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్ట్, సైన్స్ అండ్ కల్చర్ ఎగ్జిబిషన్ ఘన విజయాన్ని సాధించింది.





# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం

- సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ల విజ్ఞప్తి

**ఖానాపురం / మార్చి 5 (ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేస్తున్న మెగా వైద్య ఆరోగ్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని పిహెచ్సి డాక్టర్లు జ్యోతి, అరుణ్ కుమార్ జోషి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు నర్సంపేట మెడికల్ కాలేజీ స్పెషలిస్ట్ వైద్యులతో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్., చిన్నపిల్లల వైద్యులు, స్త్రీల వైద్య నిపుణులు ,కంటి వైద్యులు ,డెంటల్ వైద్యులు మెగా వైద్య శిబిరంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

# శాస్త్ర సాంకేతికత లేని మానవ మనుగడను ఊహించలేము

- కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ రవీందర్ .

**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 5.** శాస్త్ర సాంకేతికత లేని లేదా అభివృద్ధి సాధించని మానవాళి మనుగడను ఊహించలేమని కాకతీయ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విశ్రాంత ఆచార్యులు డాక్టర్ రవీందర్ వడ్డే తెలియజేశారు. భూపాల్ పల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారము ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రమణారావు అధ్యక్షతన సైన్స్ డే ను పురస్కరించుకుని కళాశాలలోని సైన్స్ విభాగం వారు ఏర్పాటు చేసిన ఒకరోజు సెమినార్కు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ రవీందర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నిత్యజీవితంలో సైన్స్ వినియోగం గురించి ఉదాహరణలతో వివరించడమే కాక ప్రాచీన మానవుని నుండి నేటి ఆధునిక మానవుని వరకు అన్ని రంగాలలో సాధించిన అభివృద్ధికి మూలం సైన్స్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (TAS)జోనల్ సమన్వయకర్త ఆచార్య వి కిషన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సైన్స్ లో మానవాళి సాధించిన ప్రగతి ఆధునికరం విశ్లేషించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ నిత్యజీవితంలో శాస్త్ర సాంకేతికత వినియోగాన్ని మంచి చెడు విచక్షణతో ఉపయోగించుకొని విద్యార్థులు వృద్ధిలోకి రావాలని ఉద్బోధించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎన్ కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# టిఆర్పి పార్టీలో చేరికలు



**చిట్యాల (ప్రజాజ్యోతి )మర్చి 5** మండలం లోని గోపాలపురం గ్రామంలో గురువారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ)లో యువత పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన యువతకు కండువాలు కప్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల హక్కుల కోసం నిజాయితీగా పోరాడుతున్న పార్టీ టీఆర్పీ మాత్రమేనని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వాలు చేసిన మోసాలను ప్రజలు గుర్తుంచుకున్నారని, ఇక మోసపోవడానికి సిద్ధంగా లేరని తెలిపారు. తీన్మార్ మల్లన్న చేస్తున్న పోరాటాలు యువతను ఆకర్షిస్తున్నాయని, ప్రతి గ్రామం – ప్రతి గడపకు పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాబోయే 2028 లక్ష్యంగా యువత, మహిళలు, రైతులు, కార్మికులు అందరినీ కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ, తెలంగాణలో పెద్ద ఎత్తున యువత టీఆర్పీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు.తీన్మార్ మల్లన్న ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇనుగాల ప్రణయ్ రాజ్, జిల్లా కోఆర్డినేటర్, పార్టీలో చేరిన నాయకులు లక్ష్మణ్ ప్రసాద్ స్ఫూర్తి వైద్య మంద రాజేష్ పైడిపాల సురేష్ గణేష్ శివ సంజయ్ చంద్రమౌళి పాల్గొన్నారు.

## రోహీరు శంకరాజుపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి




ఏటూర్ నాగారం మార్చి 05 ప్రజా జ్యోతి ఏటూర్ నాగారం మండలంలోని రోహీర్ శంకరాజుపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఏటూర్ నాగారం ఐటిఐ డిగ్రీ జూనియర్ కాలేజీ హై స్కూల్ వెళ్లడానికి ప్రతిరోజు ప్రైవేట్ వెహికల్ లో పోను రాను చార్జి 60 రూపాయలు వెచ్చించి వెళ్లడం జరుగు తుంది అయినప్పటికీ సమయానికి స్కూలుకు కాలేజీకి వెళ్లడం లేదు నిరు పేద కుటుంబానికి చెందినవారు కొంతమంది ఇంటి దగ్గరే ఉంటూ కూలి పను లకు వెళ్తూ చదువుకు దూరం అవుతున్నారు మరి కొంతమంది చెడు అలవా ట్లకు బానిస అవుతున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు పట్టించుకోని ఈ రెండు గ్రామాలకు శంకరపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు గతంలో రోహీర్ పి. హెచ్. సి సందర్శించడానికి వచ్చినప్పుడు గౌరవ కలెక్టర్ గారికి రాత పూర్వకంగా ఇవ్వడం జరిగింది అలాగే రెండు వారాల క్రితం ములుగు వెళ్లి గ్రీవెన్స్ లో కూడా ఇవ్వడం జరిగింది . ఫ్రీ బస్సు ఉన్నప్పటికీ రెండు గ్రాముల ప్రజలు బడి పిల్లలు సాధారణ ప్రయాణి కులు ప్రైవేటు వాహనాలలో ప్రయాణించడం జరుగుతుంది . కావున మాయందు దయతలిచి జిల్లా అధికారులు ఆర్టీసీ ఆర్ఎం డి ఎమ్ జిల్లా అధికా రులు బస్సు సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారూ.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




లింగాల గణపురం, మార్చ్, 5 (ప్రజాజ్యోతి) మండలంలోని కుందారం గ్రామ ఉన్నత పాఠశాల లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల ప్రధా నోపాధ్యాయులు బిట్ల రవిశంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో స్వీయ క్రమశిక్షణను, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులుగా కుమారి జె హారిక, జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎండి రజి యొద్దీన్, 15 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయు లుగా మారారు, కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బి శ్రీనివాసచారి, డి రజిత,కృష్ణవేణి,కె రమాదేవి, వి శ్రీనివాస చారి, బి రాములు, ఎం సుధారాణి, ఎమ్ రజిని పాఠశాల సిబ్బంది ఆర్ సిద్ధార్థ, హుస్సేన్లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి మండల అధ్యక్షులు శివకుమార్



లింగాల గణపురం, మార్చ్, 5 (ప్రజా జ్యోతి): కుందారం గ్రామానికి చెందిన బైరు రాజు - ప్రణతి వివాహం జనగామ జిల్లా కేంద్రంలోని సాయిరాం కన్వె న్షన్ హాల్ జరగగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినా లింగాల గణపురం మండల మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి, లింగాల గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, దూసరి గణపతి, కాటం కుమారస్వామి జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మాజీ బుజగంపల ఆంజనేయులు,జిల్లా నాయకులు లోకుంట్ల ప్రవీణ్, గండి శ్రీను, ఆనంద్ హాజ రయ్యారు...

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- - పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి





వరంగల్, మార్చి 05(ప్రజాజ్యోతి): వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండ లంలోని కమర్పల్లి ఎంపీపీఎస్ పాఠశా లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా పాఠశాల తర గతి గదులు, పరిసరాలను కలెక్టర్ పరి శీలించారు. పాఠశాల ప్రాంగణం పరి శుభ్రంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, వెంటనే శుభ్రప రిచే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యా ర్థులకు అనుకూలమైన పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్య తను కలెక్టర్ పరిశీలించారు. వంట గది పరిస్థితులు, వండిన ఆహారం, నిల్వ ఉంచిన సరుకులను పరిశీలించి విద్యార్థులకు పోషకాహారం నాణ్యతగా అందేలా చూడాలని సూచించారు. ఇదే పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులకు అంది స్తున్న పోషకాహార పదార్థాలు, వాటి నిల్వ విధానం మరియు గడువు తేదీ లను పరిశీలించారు. పిల్లలకు ఎల్లప్పుడూ తాజా మరియు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్య పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ పాఠ శాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలె క్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమా, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో గుర్తుతెలియని మృతదేహం

రాయపర్తి, మార్చి 5,ప్రజా జ్యోతి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం అయింది.రిజర్వాయర్ లో చేపలు పెట్టే జాలర్లకు మృతి దేహం కన పడ టంతో పోలీసులకు సమాచారం అందించారు. రిజర్వాయర్ లో నీటి ప్రవాహం తగ్గడంతో మృతి దేహం ఒడ్డుకు కొట్టుకు వచ్చింది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బొల్లికుంటలో ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



వరంగల్ సిటీ, మార్చి 05(ప్రజాజ్యోతి): వరంగల్ ఈస్ట్ గురుకుల డిగ్రీ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నగరంలోని బొల్లికుంట గ్రామంలో ఏడు రోజుల పాటు చేపట్టిన ప్రత్యేక శిబిరం గురువారం విజయవంతంగా ముగి సింది. ఈ శిబిరంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజ సేవా కార్యక్రమాలలో చురు కుగా పాల్గొని గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేశారు. మొదటి రోజు శిబిరం ప్రారంభోత్సవ సమావేశంతో ప్రారంభించిన అనంతరం వాలంటీర్లు బొల్లికుంట లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. రెండవరోజు శివా లయం ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిం చారు. మూడవ రోజు గ్రామంలో ర్యాలీ నిర్వహించి మహిళా సాధికారత, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, విద్య ప్రాముఖ్యత వంటి అంశాలపై నినాదాలు చేశారు. నాలుగవ రోజు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పరిసరాలను శుభ్రంచేసి పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను గ్రామస్థులకు తెలియజేశారు. ఐదవ రోజు గ్రామంలో 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయసు నిరుద్యోగ యువతపై సర్వే నిర్వహిం చారు. ఆరవ రోజు బొల్లికుంట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల గోడలపై నీటి సంరక్షణ, విద్య ప్రాముఖ్యత వంటి సామాజిక సందేశాలతో వాల్ పెయింటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏడవ రోజు శిబిరం ముగింపు సందర్భంగా వాలిడిక్టరీ సమా వేశం నిర్వహించబడింది. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వాలంటీర్లు ఫ్లాష్ మాబ్ ప్రదర్శన చేసి సమాజానికి అవగాహన కల్పించారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం పెంపొందడమే కాకుండా గ్రామాభివృ ద్ధికి అవసరమైన సామాజిక బాధ్యతను గుర్తుచేసింది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవ లను గ్రామస్థులు మరియు అతిథులు అభినందించారు. ఇందుకు కారణమైన గురుకుల కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం కోఆర్డినేటర్ మాణిక్యరేఖను, విభాగ సభ్యులను ప్రిన్సిపల్ డా. వి రాధిక మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## హన్మకొండ జిల్లా కలెక్టర్ ను సన్మానించిన మేయర్




వరంగల్ సిటీ, మార్చి 05(ప్రజాజ్యోతి): ఇటీవల హన్మకొండ జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పాయ్ ను గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో నగర మేయర్ గుండు సుధారాణి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా కమిషనర్ గా సేవలు అందిస్తూ హన్మకొండ జిల్లా కలెక్టర్ గా నియామకం కావడం సంతో షంగా ఉందని ప్రజలకు మరింతగా వారి సేవలు అందిస్తారని మేయర్ ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ జనార్దన్, సి హెచ్ ఓ రమేష్, అకౌంట్స్ అధికారి శివ లింగం, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీం దర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, ఈ ఈ సంతోష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ కోసం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గది నిర్మాణం

- ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మార్చి 5 ప్రజాజ్యోతి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (ఎస్)గ్రామం లోగురువారం ఇటీ వల పర్యటన సమయంలో తండా ప్రజలు, స్థానిక నాయకుల విన్నపం మేరకు వాటర్ ప్లాంట్ కోసం ఒక చిన్న రూమ్ అవసరం ఉన్నది అని అడుగగా తక్షణమే స్పందించి, వారికి ఇచ్చిన హామీ ప్రకారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూమ్ నిర్మాణం పూర్తి చేయించి,గురువారం దాని నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, స్థానిక సర్పంచ్ సంతోష్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేత కుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్ పార్టీ ముఖ్య నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.